

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 4 జూన్ 2025 పేజీలు 10


# రాష్ట్రంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

- గత పాలకుల అనాలోచిత నిర్ణయాల ఫలితం రాష్ట్రంపై వడ్డీల భారంబి పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- ప్రజల సొమ్ముకు ప్రజా ప్రతినిధులు అండగా నిలవాలి
- విడదీసే సంస్కృతికి ఆద్యం పోసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ : ఎంపీ ఈటెల






కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నేడు రాష్ట్రంలో సంక్షేమం బి అభివృద్ధి సమపాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన సాగుతుందని పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుర్ధిల శ్రీధర్ బాబు అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీలో సుమారు ఒక కోటి 17 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నిర్మించిన కమిటీ హాల్ ను ముఖ్యఅతిథిగా హాజరై మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , నియోజకవర్గ ఇన్చార్జ్ మధు యాష్కి లతో కలిసి ప్రారంభించారు. మిగతా 2లో

చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి సమాజ నిర్మాణంలో

# భాగస్వాములు కావాలి

-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మారుతున్న కాలానికి,పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానానికి ఏదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం బేగంపేట్ ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో బి.సి. గురుకులాలు,హాస్టల్స్‌లో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన నన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅ తిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలోల మ ంచి ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు అభినందనలు, శుభాకంక్షలు తెలియజేశారు. పదవ తరగతి పరీక్షలో 593 మార్కులు సాధించిన దుర్గా భవాని,590 మార్కులు సాధించిన శివాణిలు,580కిపైన మార్కులు తెచ్చుకున్న 31మంది,570 పైన మార్కులు తెచ్చుకున్న 216 మంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు వారి ప్రాంతానికి , రాష్ట్రానికి పేరు,ప్రతిష్టలు తీసుకువచ్చి, సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. మిగతా 2లో

## భూ సమస్యల పరిష్కారానికే

# రెవెన్యూ సదస్సులు

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భూమి సమస్యలు భూ భారతితో పరిష్కారం అవుతాయని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ వెంకా రెడ్డి , కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాసరావు,రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ చంద్రారెడ్డి లతో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. మిగతా 2లో

# మలక్ పేట్ సీవరేజ్ సమస్య ప్రాంతాన్ని పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

- గత కొన్నిరోజులుగా ట్రాఫిక్‌కి ఆటంకంగా మారిన మురుగు సమస్య
- ఇప్పటికే జీహెచ్ఎంసీ జలమండలి సమన్వయంతో సాగుతున్న పనులు
- దశాబ్దాల సీవరేజ్ లైన్ శిథిలం కావడంతో తలెత్తిన సమస్యగా గుర్తింపు
- హెూటల్ కి 10వేల జరిమాన విధించాలని అధికారులకు ఎండీ ఆదేశం..






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మలక్‌పేట్ నల్గొండ చౌరస్తాలో సీవరేజ్ మరమ్మత్తు పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మలక్‌పేట్ అక్బర్ ప్లాజా వద్ద మురుగు సమస్య తలెత్తి ట్రాఫిక్ ఆటంకం ఏర్పడింది. దీంతో జలమండలి అధికారులు పర్యటించి రెండు దశాబ్ధాల క్రితం సీవరేజ్ లైను శిథిలమైపోవడంతో అవుట్‌లెట్ లేక వర్షం కురిసిన సమయాల్లో సీవరేజ్ రహదారిపై పొంగుతున్నట్టు గుర్తించారు. ఇదే ప్రాంతంలో జీహెచ్ఎంసీ వాననీటి కాలువ ఉండడం, ట్రాఫిక్ రద్దీ ఉండడం, సీవరేజ్ లైన్లు ధ్వంసమైన ప్రాంతాన్ని ఖచ్చితంగా గుర్తించలేకపోయారు.

ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించి నల్గొండ చౌరస్తా నుంచి మలక్‌పేట్ ఆర్‌యూబీ వరకు సీవరేజ్ లైన్ల నిర్మాణం చేపట్టడానికి అధికారులతో చర్చించారు. మిగతా 2లో

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ధ్యేయం

▸▸ మల్లికార్జున్‌నగర్ కాలనీ పార్క్ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ▸▸ కార్యక్రమంలో పాల్గొన్న మధు యాష్కి గౌడ్, కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఐ.టి శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్‌లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనలో భాగంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జునగర్‌లో 68 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన పార్క్ ప్రారంభించిన అనంతరం జహంగీర్ కాలనీలో రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పార్టీలకు అతీతంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి కాలనీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రజా ప్రతినిదులు అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లికార్జుననగర్ కాలనీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నిరంజన్, ఎస్. వెంకటేష్, వెంకటేష్‌గౌడ్, ఎల్లయ్యగౌడ్ హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ముద్దగొని రామ్మోహన్‌గౌడ్, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ యూత్, మహిళా, సేవాదల్, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మలక్ పేట్ సీవరేజ్ సమస్య ప్రాంతాన్ని పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి







**మొదటిపేజీ తరువాయి...** ఈ కొత్త సివరేజ్ లైన్లవల్ల తాత్కాలికంగా మురుగు సమస్య తలెత్తకుండా ఉంటుందని అన్నారు. అలాగే సమీపంలోని భవణాలనుంచి ఉత్పన్నమయ్యే సీవరేజ్‌ను ఎక్కడికక్కడే కాకుండా ఒకే అవుట్‌లెట్ వద్ద అనుసంధానం చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

అలాగే సమీపంలోని అన్నీ సీవరేజ్ లైన్లను, మ్యాన్‌హోళ్లను డీ సిల్టింగ్ చేసి మురుగు పొంగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. భవిష్యత్తులో సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారంకోసం ఇరు శాఖల అధికారులు సర్వే నిర్వహించాలని అన్నారు.

నగరంలోని సీవరేజ్, వాననీటి కాలువ అనుసంధానం అయ్యే పాయింట్లను గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో రెండు లైన్లను వేరువేరుగా నిర్మిస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని భావించారు. దీనికోసం ఇరుశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

సీవరేజ్ ఓవర్ ఫ్లోకు కారణమైన హొటల్‌కి 10వేల జరిమానా..

నల్గొండ చౌరస్తాకు ఆనుకొని ఉన్న భవనంలో హొటల్ యజమాని తన సీవరేజ్ లైనును నేరుగా జలమండలి సీవరేజ్ నెట్వర్క్‌కు అనుసంధానంచేసి అందులో ఆహార, వ్యర్థ పదార్థాలను వేస్తూ వస్తున్నాడు. దీంతో ఆ ప్రాంతంలో మ్యాన్‌హోళ్లు నిండిపోయి రహదారులపై మురుగు పారుతుంది. ఈ నిర్లక్ష్యం వహించిన హొటల్ యజమానిపై ఎండీ అశోక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీవరేజ్ ఓవర్ ఫ్లోకు కారణమైన హొటల్ యజమానికి 10 వేల జరిమానా విధించమని అధికారులను ఆదేశించారు. అలాగే 10 రోజులలో సిల్ట్ ఛాంబర్ నిర్మించుకోకపోతే జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి హొటల్‌ను సీజ్ చేయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సీజీఎం నాగేందర్, జీఎం ఇతర అధికారులు, హైడ్రా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహానగరంలో రూ. 10 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తామని కేటాయింపులకే పరిమితం కాకుండా తాము అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. నగరానికి విద్య, ఉద్యోగ, వ్యాపార ఇతర పనుల నిమిత్తం వలస వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

ఎవరు ఎన్ని విమర్శలు చేసినా పట్టింపులేకుండా ముందుకు వెళతామన్నారు. గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన ఏడు లక్షల కోట్లకు వడ్డీలు కడుతున్నామని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిధులు సమాకూరుస్తామని తద్వారా వాటిని అర్ధవంతమైన

ఆర్థిక వనరులుగా మారుస్తామని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిలో ముందుకు వెళుతున్నందునే హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఇతర దేశాల నుండి వస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో భైరామల్ గూడ చెరువుకు నిధులు విడుదల చేస్తామని తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం మంచినీరు, డ్రైనేజి, సీవరేజి అభివృద్ధి చేయడానికి రాబోవు రెండు దశబ్దాలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తామని త్వరలో సీఎం ఆధ్వర్యంలో భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మానవ సంబంధాలు చాలా ముఖ్యమని నాయకుల మధ్యన స్నేహ పూర్వక సంబంధం ఉండాలన్నారు.

ప్రజల సొమ్ముకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆదర్శంగా నిలవాలని కేసీఆర్ వచ్చిన తర్వాత ఒక పార్టీ నాయకులు మరో పార్టీ నాయకులను కలవవద్దనే సంస్కృతీ తీసుకువచ్చారని విమర్శించారు. ఇలాంటివి ప్రజాస్వామ్యానికి మంచిదికాదని శత్రువులలాగా ఉంకూడదన్నారు. ఈకార్యక్రమంలో, ఎంఎల్సి బొగ్గారాపు దయానంద్, కార్పొరేటర్లు వంగా మధుసూధన్ రెడ్డి, బానోతు సుజాత నాయక్ ,మార్కెట్ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ, అశోక్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, మద్ది కరుణాకర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పూల నాగరాజు, కాలనీ అధ్యక్షుడు హన్మంతరెడ్డి, కార్యదర్శి బెనర్జీ, ఉపాధ్యక్షురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి సమాజ నిర్మాణంలో

# భాగస్వాములు కావాలి



**మొదటిపేజీ తరువాయి...** బి.సి.గురుకుల పాఠశాలలు,హాస్టల్‌లో లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారని,మంచి బోధన అందిస్తున్న అధ్యాపక వర్గానికి అభినందనలు తెలియజేశారు. పదవ తరగతి పరీక్షల్లో 17వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే,వందల్లోనే,570 కిపైగా మార్కులు వచ్చాయని,మరింత మంది విద్యార్థులకు మార్కులు వచ్చేవిధంగా కృషిని పెంచాలన్నారు. మీ దగ్గరనుంచి మంచి ఫలితాలు రావాలని, విద్యార్థులు పాస్ మాత్రమే కాకుండా మంచి ర్యాంకులు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు రావల్సిన బెనిఫిట్స్ సంస్థ తరపున ప్రభుత్వంనుంచి ఏప్పటికప్పుడు ఇస్తున్నామని,ఈ అకాడమినుంచి 140 స్కూల్‌లల్లో 100 శాతం ఉత్తీర్ణత శాతం ఉందని,మిగిలిన స్కూల్‌లో ఏందుకు తక్కువ వచ్చిందొ రివ్యూ చేయాలన్నారు. ట్రెక్కింగ్,సెయిలింగ్ పోటీలకుకూడా వారికి నైపుణ్యాలు అందిస్తున్నామని,చెడు ప్రభావమునకు లోను కాకుండా భవిష్యత్తును లక్ష్యంగా ఏంచుకుని మారుతున్న కాలానికి,పరిస్థితులకు అనుగుణంగా పోటీ ప్రపంచంలో నెగ్గి ఉన్నత స్థానాలకు ఏదగాలన్నారు. గురుకులాల్లో ట్రైయిన్డ్ టీచర్స్ మంచి పరీక్షలు రాసి ఉద్యోగంలో వచ్చిన వారు ఉన్నారని,ఏ గురుకులాల్లో కూడా ఖాళీ స్థానాలు ఉండకూడదని,అన్ని స్కూల్‌లు 100 సీట్లు నిండాలని, అన్ని గురుకులాలు పోటీపడి మాకు అందులోనే సీటు రావాలనేవిధంగా ఏదగాలన్నారు. చదువు కుటుంబాదన్ని భవిష్యత్తును మారుస్తుందని, పిల్లల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం కావాలంటే వారి చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాని, చదువే అన్ని సమస్యలకు పరిష్కారం అని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గాల్లో 25 ఏకరాల్లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభించనున్నదని,ఇప్పటికే 58 స్కూల్‌లు మంజూరు అయ్యావన్నారు. 593 మార్కులు తెచ్చుకున్న దుర్గా భవాని,590 మార్కులు సాధించిన శివాణిలకు ఇతర విద్యార్థులకు రాష్ట్ర మంత్రి అభినందనలు,శుభకాంక్షలు తెలిపారు. జ్యోతిరావు బాపూ పూలే సినీమాను అన్ని గురుకులాల్లో చూపెడతామని, తల్లిదండ్రులతోసహా చూపెడతామన్నారు. మహిళలు ఇంత గౌరవంతా చదువుకుంటున్నారంటే ఆనాడు సావిత్రిబాయి పూలే ఆదర్శాలు నేటి ఈ ఫలాలేఅని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా పదవ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు,అధ్యాపకులకు,శాలువాకప్పి మెమోంటోను అందజేసి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శ్రీధర్,కమీషనర్ బాల మాయదేవి, గురుకుల సెక్రెటరి సైదులు,ఎం.బి.సి.ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ,ఎం.డి. డా. మల్లయ్యభట్టు,సీ.ఈ.ఓ. ఆలోక్‌కుమార్,మద్దిలేటి,జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్,డా. జి. తిరుపతి,వసతి గురువాహనల అధికారులు,సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**మొదటిపేజీ తరువాయి...** భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తమ వద్దకు వచ్చే అధికారులకు తమ సమస్యలను విన్నవించి పరిష్కరించుకునేందుకు ప్రజలు, రైతులు సహకరిం చాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సస్సులను 3 వ తేదీ నుండి 6వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగునని ,ఉదయం 10 గంటలకు నిర్దేషిత ప్రాంతంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమవు తాయని ఎమ్మెల్యే గాంధీ వెల్లడించారు. 3వ తేదీన గోపనపల్లి, నల్లగండ్ల, నానక్రాం గూడ గ్రామాలకు సంబంధించి గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో, గుట్టల బేగంపేట్, ఇజ్జత్ నగర్, గఫూర్ నగర్, మాదాపూర్ గ్రామాలకు సంబంధించి మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ లో గల వార్డు కార్యాలయంలో 4వ తేదీ ఉదయం 10 గంటలకు రాయదుర్గం కల్సా, రాయదుర్గం పాన్ ముఖా, రాయదుర్గం పైగా, దర్గాహుస్సేన్ షావలి, భాజాగూడా గ్రామాలకు సంబంధించి దర్గా హుస్సేన్ షావలిలోని వార్డు కార్యాలయంలో, మియాపూర్, రామన్నగూడ, మక్తా మహబూబ్ పేట్ గ్రామాలకు సంబంధించి మియాపూర్ లోని మయూరి నగర్ లోని వార్డు కార్యాలయంలో ప్రారంభమవుతాయన్నారు. 5వ తేదీన ఉద యం 10 గంటలకు శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, కంచ గచ్చిబౌలి గ్రామాలకు సంబంధించి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో, తారా నగర్, చందానగర్ గ్రామాలకు సంబంధించి చందా నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రారంభమవుతాయి. చివరగా 6వ తేదీ ఉదయం 10 గంటలకు హాఫీజ్ పేట్, కొత్తగూడ, మదీనగూడ గ్రామాలకు సంబంధించి హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ లోని వార్డ్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తారు అని ,ఇట్టి సస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో , అధికారులు నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ ఆచరణతో ప్రపంచశాంతి : బిజెపి జాతీయ నేత పి.మురళీధర్ రావు




హైదరాబాద్,మేజర్ న్యూస్: హిందూ ధర్మ ఆచరణతో ప్రపంచ శాంతి సాకారమవుతుందని బిజెపి జాతీయ నేత పి.మురళీధర్ రావు అన్నారు.ఆయన ప్రసంగానికి సంబంధించిన వివరాలను సనత్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు లింగంపల్లి నర్సింగరావు,ఆకుల మహేష్ మీడియాతో మంగళవారం పంచుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అమెరికాలోని వివిధ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు మురళీధర్ రావు ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. అందులో ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మం సనాతనమైనదని అన్నారు.ఎక్కడ మంచి ఉన్నా నేర్చుకోవాలని,చెట్టు పుట్టల్లో సైతం దైవాన్ని చూడాలని చెబుతుందన్నారు.అంతేకాకుండా వర్ణ,వర్గ, ప్రాంత,జాతి,మత,కుల భేదాలు లేకుండా వసుధైక కుటుంబకం అనే సందేశాన్నిచ్చే ఏకైన ధర్మం హిందూ ధర్మమేనని స్పష్టం చేశారు. ప్రపంచమంతటా విపత్కర పరిస్థితులు నెలకొన్న తరుణంలో హిందూ ధర్మం సర్వజనులకు ఒక కాంతి రేఖలా కనిసిస్తోందని తెలిపారు.అదే విధంగా కేంద్రంలో ఉన్న ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను గురించి అక్కడి వారికి వివరించారు.ఆపరేషన్ సింధూర్ వంటి సాహసోపేతమైన నిర్ణయాలు సాధ్యపడడం వెనుక ప్రధాని పడిన తపనను వివరించారు.అమెరికా, భారత్ మధ్య బంధాలు బలోపేతం కావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.అమెరికాలో జరిగిన కార్యక్రమాల్లో హెచ్ఎస్ఎస్ ప్రతినిధులు సహ సంఘ్ చాలక్ కొప్పుల నరసింహ,అనిల్ శర్మ,అశ్విన్ రెడ్డి,కార్తీక్ రంగరాజన్,సునిల్ గౌరిశెట్టి,శ్రీనివాస్,రవి పులి,అమెరికా బిజెపి అధ్యక్షుడు అడపా ప్రసాద్, ఇతరులు కల్వల రమేశ్,కమలాకర్ నల్లాల, కౌన్సిల్ జనరల్ ఆఫ్ ఇండియా సోమనాథ్, అమెరికా తెలుగు అసోసియేషణ్ మాజీ అధ్యక్షుడు కరుణాకర్ రావు,మాజీ ఏబీవీపీ నాయకుడు సత్యనారాయణ రెడ్డి,శ్రీని,నిర్మలా రెడ్డి,అశోక్, విశ్వేశ్వర్ రెడ్డి,చల్మా రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు సనత్ నగర్ సీనియర్ నాయకులు వెల్లడించారు.

# నాలాల చెంత...భవన వ్యర్థాలు

### డీసీ గారూ... జరా పట్టించుకోరూ...!



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ సమీపంలోని సుధానగర్ కాలనీ రోడ్డు నెంబర్ – 10 లో నాలా పైనే బిల్డింగ్ డిస్ మెంటల్ వ్యర్థాలు, డ్రైబ్రిస్ పారబోశారు. ఈ వ్యర్థాలు నాలాలో పడిపోయి మురుగు నీటి పారుదలకు అడ్డంకిగా మారుతోంది. దీంతో మురుగు నీరు నాలా నుంచి సాఫీగా వెళ్ళకుండా సమీప ఇళ్ళల్లోకి చేరుతుంది. తద్వారా భరించ లేని దుర్గంధం వెదజల్లు తుందని, ఇళ్ళల్లో ఉండలేక పోతున్నామని స్థానికులు వాపోయారు. రోడ్లు, నాలాలు, ఖాళీ స్థలాలలో భవన నిర్మాణ వ్యర్థ శిథిలా లు, ఇళ్ళలోని చెత్త చెదారం పారవేస్తే రూ 25 వేలు జరిమానా విధిస్తామని ఒక వైపు జీహెచ్ ఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నా, నిర్లక్ష్యంగా ఇలా నాలాలపైనే వ్యర్థాలను పారబోశారు. ఇకనైనా మల్కాజిగిరి సర్కిల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారాని కి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# క్షేత్ర స్థాయిలో కొనసాగుతున్న లైసెన్స్డ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం-జిల్లా సర్వే అధికారి వి. శ్రీరామ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భూమి హద్దులు,రాళ్లు, చైన్ సిస్టం తదితర అంశాలపై సర్వేయర్లకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా సర్వే అధికారి వి. శ్రీరామ్ అన్నారు. మంగళవారం గోషామహల్ స్టేడియంలో జరిగిన లైసెన్స్డ సర్వేయర్స్ ట్రైనింగ్ ప్రొగ్రాంలో సర్వే శిక్షణ పొందుతున్న యువకులకు భూమి కొలత పద్ధతులపై ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లైసెన్స్డ సర్వేయర్స్ ట్రైనింగ్ ప్రొగ్రాంను గత వారం 26వ తేదిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మించడం జరిగిందని,ఈ ట్రైనింగ్‌లో భాగంగా క్షేత్ర స్థాయిలో భూముల కొలతలు ఏలా చేయాలో, భూమి హద్దులు,రాళ్లు ఏలా ఉంటాయో, చైన్స్ సిస్టంద్వారా భూమిని కొలతలు చేయు విధం గురించి,శిక్షణ పొందుతున్న యువకులకు పలు సూచనలుచేస్తూ గొలుసు ద్వారా భూమిని కొలతలు చేయ పద్ధతులల్లో ఉండిన నక్షా హదురాళ్ళను ,మోఖాపై ఏలా ఉంటాయో వివరించారు. ఈ కొలతలు చేయు పద్ధతులను బ్యాచుల వారిగా విభజించి వారికి తగిన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్




రాజేష్‌కుమార్,సర్వేయర్లు విజయ్‌కుమార్,రంగయ్యలు పాల్గొని యువకులకు తగిన శిక్షణ ఇచ్చారు.



రహ్మత్‌నగర్... కాంగ్రెస్ పార్టీ నేత రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సీఎన్.రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో హస్తం పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎన్.రెడ్డిని శాలువాలతో సత్కరించిన అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

## ఈనెల 5న శాంతినికేతన్ ఫౌండేషన్‌లో బ్లడ్ డొనేషన్ క్యాంప్

### ఎసిపి కాశిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రపంచ పర్యావరణ పర్యావరన దినోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీన గురువారం ఉదయం శాంతినికేతన్ ఫౌండేషన్‌లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి, సిఐ మహేష్‌గౌడ్‌లకు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చేపూరి సునీత, యోగిత పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

### ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి తమ పాలనలో పెద్దపీట వేయాలని ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ అవేర్నెస్ పైన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ అజీజ్ పాషా, ఉమ్మడి రాష్ట్ర మాజీ మైనారిటీ కమిషన్ మెంబర్ ఎంఏ సిద్ధికి, ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ చైర్మన్ సయ్యద్ ముక్తార్ హుస్సేన్ మాట్లాడారు. రాష్ట్రంలో మైనారిటీ సబ్ ప్లాన్ అమలుతో పాటు నాలుగు శాతం రిజర్వేషన్లను కూడా అమలు చేయాలని కోరారు. మైనారిటీల రూ. 3 వేల కోట్ల బడ్జెట్ ను సంపూర్ణంగా వారి సంక్షేమానికి వినియోగించాలని తెలిపారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు 12% రిజర్వేషన్లను ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్ లలో అమలు చేసి మైనారిటీలకు న్యాయం చేయాలని కోరారు. ఉర్దూ మీడియం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను అందజేయాలని తెలిపారు. మైనారిటీల గ్రేవ్ యార్డ్స్ కొరకు 125 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎండి అలీ, సత్తార్, ఆవాస్, వినాయక అలీ భాగ్రి తదితరులు పాల్గొన్నారు.

## రేతిబౌలిలోని విద్యుత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన డి.ఈ. టి. సుధీర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రేతిబౌలిలోని టిజిఎస్‌పిడిఎల్ డివిజనల్ ఇంజినీర్ కార్యాలయం ప్రాంగణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సూర్యనగర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రేతిబౌలి డి.ఈ. టి. సుధీర్ పాల్గొని తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి,జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో సి.బి.డి. ఏ.డి.సాయి మోహన్,సిబిడి ఏ.ఈ.,డివిజన్ ఇంజినీర్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రొఫెసర్ జయశంకర్ వెల్ఫేర్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ వసంతపురి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వసంతపురి కాలనీ లోని ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. అంబేద్కర్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో 40 రోజుల పాటు నిర్వహించిన 'సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్' ముగింపు సందర్భంగా వివిధ క్రీడా పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా ప్రముఖ పారిశ్రా మిక వేత్త, మల్లాపూర్ పారిశ్రామికవాడ మాజీ చైర్మన్ నిమ్మల శంకర్ హాజరై విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ సంద ర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృ తిక కార్యక్రమా లు ఆహుతులను ఆకట్టుకు న్నాయి.

IN THE COURT OF THE
HON'BLE VIII JUNIOR CIVIL
JUDGE ::CITY CIVIL COURT
AT HYDERABAD
O.S.No. 2086 OF 2025
Between:
Nagraj Navle & others
... Plaintiffs
AND
The Tahsildar and others
.. Defendants
To
All concerned.
Please take notice that the above named Plaintiff has filed the above suit for declaration of legal heirs against you, on the above said Hon'ble Court was please to order public notice in the said newspaper as such you are hereby informed that the above said suit is posted on20-06-2025 for your appearance if any, that if you failed to appear before the Hon'ble Court on the above said date at 10:30 am in that case you will be set ex parte and the matter will be decided as per Law.
//BY ORDER OF THE COURT//
MD AMER ALI, B.com,LL.M.(Osm.)
V.Siddharth, Advocates.
# 20-3-1016,Shah Gunj,
Charminar, Hyderabad, T.G
Cell: 7306363434

# సూపర్ హీల్ – గాయాల సంరక్షణలో ఒక పురోగతి

▶▶ ఓషధి హెల్త్ సర్వీసెస్ వనస్థలిపురం వారిచే మానవ వైద్య, మగ్రియన్ హెల్త్ సైన్సెస్ హరిద్వార్ వారి సౌజన్యంతో వనస్థలిలో 29న హెల్త్ క్యాంప్

▶▶ గాయాల నిర్వహణపై మెగా హెల్త్ క్యాంప్ – అవగాహన సదస్సు ▶▶ బ్రోచర్ ఆవిష్కరించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి, వైద్య నిపుణులు





వనస్థలిపురం,మేజర్న్యూస్ః భారత దేశంలో పెరుగుతున్న దీర్ఘకాలిక, నయం కాని గాయాల భారాన్ని పరిష్కరించడానికి ఒక ప్రధాన చొరవలో ఓషది హెల్త్ సర్వేసెస్, మానవ వైద్య, మగ్రియన్ హెల్త్ సైన్సెస్ కలిసి వనస్థలిపురంలోని ఓషది ప్రాంగణంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక క్యాంప్లో నాన్ హీలింగ్ అల్సర్స్, డయాబెటిక్ ఫుట్ అల్సర్స్, బెడ్ సోర్స్, అనో – రెక్టల్ వ్యాధులు, ఫైల్స్, అనల్ ఫిషర్, ఫిస్టులా పిలోనిడల్ సైనస తదిత వ్యాధుల రోగ నిర్ధారణ, అధునాతన చికిత్స ఎంపికలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం వనస్థలిపురం సచివాలయనగర్లోని ఓషది హెల్త్ సర్వీసెస్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాహకులు వివరాలు వెల్లడించారు. ఈనెల 29 వ తేదీన నిర్వహించనున్న ఈ హెల్త్ క్యాంప్లో సూపర్ హీల్ పరిచయం, ఐఐటి బెనారస్ హిందూ యూనివర్శిటీ సహకారంతో మగ్రియన్ హెల్త్ సైన్స్ అభివృద్ధి చేసిన ప్రత్యేకమైన వినూత్నమైన, శాస్త్రీయంగా అధునాతనమైన గాయాల సంరక్షణ పరిష్కారం అందుతుందన్నారు. సూపర్ హీల్ అనేది గాయాల డ్రెస్సింగ్ మాత్రమే కాదు ఇది ఇది పద్మశ్రీ ప్రొఫెసర్ మనోరంజన్ సాహు, ప్రొఫెసర్ ప్రలేమైతి లు 15 సంవత్సరాలకు పైగా చేసిన అత్యాధునిక పరిశోధన ఫలితం అని వారు తెలిపారు. దీర్ఘ కాలిక అల్సర్లు, డయాబెటిక్ గాయాలలో గాయం నయం కావడాన్ని వేగవంతం చేయడానికి, బెడ్ సోర్లకు సమర్ధవంతమైన నిర్వహణ అందించడానికి, పిస్టులా, ఫిషర్, ఫైల్స్ వంటి అనో రెక్టల్ శస్త్ర చికిత్సల తర్వాత వైద్యకు మద్దతు ఇవ్వడం కోసం, నొప్పి ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని నివారించడానికి సూపర్ హీల్ రూపొందించబడిందని ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మగ్రియన్ హెల్త్ సైన్సెస్ హరిద్వార్ మార్కెటింగ్ డైరెక్టర్ భానుప్రతాప్, ఓషది నిలయం ప్రతినిధి డా. శ్రీకాంత్ నాంపల్లి తెలిపారు. ఈనెల 29వ తేదీన వనస్థలిపురం లోని ఓషది నిలయంలో నిర్వహించనున్న ఈ మెగా హెల్త్ క్యాంప్లో ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని నయం కాని గాయాలు, రెక్టల్ వ్యాదులతో బాధపడుతున్న రోగులకు సూపర్ హీల్, నిపుణుల వైద్య సలహా, సమగ్ర సంరక్షణ వంటి అత్యాధునిక పరిష్కారాలను ఉచితంగా పొందే అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం శైలజ 7093 615 615, జైపాల్రెడ్డి వేముల 90323 46359, గోపాల్రెడ్డి గడ్డమీది 90009 00648, పాపిరెడ్డి యం 94903 11486 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్నియోగం చేసుకుందాం

ఆరోగ్యాలను పరిరక్షించుకుందాం ః కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

ఓషది నిలయం వారి కోరిక మేరకు వారు ఏర్పాటు చేసిన సమావేశంలో బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని నిర్వాహకులతో కలిసి ఉచిత మెగా హెల్త్ క్యాంప్ బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నయం కాని రోగాలకు కూడా మంచి పరిష్కారం చూపించే విధంగా ఓషది నిలయంవారు ఏర్పాటు చేస్తున్న ఉచిత మెగా హెల్త్ క్యాంప్ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీకాంత్, నిర్వాహకులు గడ్డమీది గోపాల్రెడ్డి, శైలజ, పాపిరెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ మెగా కన్వేన్షన్–10వ వార్షికోత్సవ వేడుకలకు సన్నాహాలు




అబిడ్స్ జోన్ ఇన్ఛార్జి,మేజర్న్యూస్ః తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ)లో జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో తమ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల తేదిలను అధికారింగా ప్రకటించారు. టి.టి.ఏ. మెగా కాన్వేన్షన్ జూలై,17వ తేదినుంచి 19వ తేదివరకు జరిగే 10వ వార్షికోత్సవ వేడుకలు డిసెంబర్ నెలలో హైదరాబాద్లోని శిల్పా కళా వేదికలో నిర్వహిస్తున్నట్లు టిటిఏ అధ్యక్షులు ఎం. నవీన్రెడ్డి,వ్యవస్థాపకులు పి. మల్లారెడ్డి, అడ్వైయిజరీ కౌన్సిల్ చైర్ డా. విజయపాల్రెడ్డి,కో–చైర్ డా. మోహన్రెడ్డిలు డల్లాస్ వేదికగా జరిగిన సమావేశంలో సోమవారం రాత్రి ప్రకటించారు. ఈ వేడుకలు ఎల్.ఎన్.రెడ్డి దొంతిరెడ్డి ఈవెంట్ చైర్గా వ్యవస్తారని తెలిపారు. టిటిఏ సేవా దినోత్సవాల రోడ్ మ్యాప్ను కో–ఆర్డినేటర్ విశ్వ కె. బోర్డుకు సమర్పించారు. ఈ సమావేశంలో ప్రస్తుత అధ్యక్షులు ఎం. నవీన్రెడ్డి,అడ్వయిజరీ బోర్డుతోపాటు గత అధ్యక్షులు,కార్య నిర్వాహక కమిటీ, స్టాండింగ్ కమిటీ చైర్లు,రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంస్కృతిక సేవ,కమ్యూనిటీ ఏక్సలెన్స్కు సంస్థ నిబద్దతను పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో డి. జ్యోతిరెడ్డిను బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యురాలిగా ఏంపిక చేశారు. డల్లాస్ సమావేశాన్ని విజయవంతం చేసిన టి.టి.ఏ. బృందం ప్రవీణ్ సి.,విశ్వ కె.,నరేష్ ,బి.,వెంకట్ ఎ.,శేఖర్,సందీప్, మహేష్,,నిశాంక్లను అధ్యక్షులు నవీన్రెడ్డి,బోర్డు సభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు.

## సర్దార్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

మృతిని కుటుంబ సభ్యులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరామార్శ



ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. రాజకీయ ఒత్తిడిలను తట్టుకోలేక ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ నేత సర్దార్ కుటుంబ సభ్యులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరమార్శించి అండగా ఉంటు నిందుతులకు శిక్ష పడే విధంగా కృషి చేస్తానని వారికి ధైర్యాన్ని చెప్పారు. ఈ మేరకు మంగళవారం సర్దార్ ఇంటికి వచ్చిన కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఘటన వివరాలు సేకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు రాజకీయాలలో సర్వసాధరణం పదవిలో ఉన్న వారు ఇలా ఇతర పార్టీ నేతలను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తు ఎలాంటి ఒత్తిడిలకు తావు లేకుండా విచారణ పూర్తి చేసి సర్దార్ ఆత్మహత్యకు కారణమైన వారికి శిక్ష పడే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీకు న్యాయం జరిగేంతవరకు నా సహాకారం ఉంటుందని సర్దార్ సోదరుడు ఇబ్రహీంకు కిషన్ రెడ్డి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమలం పార్టీ నగర అధ్యక్ష్యులు లంకాల దీపక్ రెడ్డి, నేతలు కుంబాల గంగ రాజు, షర్మిలా జాదవ్, కిలారి మనోహర్, కొత్త వెంకటేష్ , శ్రీనివాస్ రెడ్డి, నగేష్ , విజయ్ తదితరలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఘనంగా ప్రారంభమైన శ్రీవారి 20వ బ్రహ్మోత్సవాలలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మంగళవారం ఉదయం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. మొదటిరోజు బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు లతో కలిసి కేంద్రమంత్రి సర్వదర్శనం కార్యక్రమంలో పాల్గొని వెంకటేశ్వరుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఘనమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భక్తులు విశేషంగా తరలిరావాలని అన్నారు. ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన సేవలను అభినందించారు. భక్తులు సైతం ఈ సదుపాయాలను వినియోగించుకొని గోవిందుని ఆశీస్సులను ఘనంగా పొందాలని కోరారు. రెండో రోజు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల సేవలు ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. అనంతరం జరిగే సర్వదర్శనం, సహస్ర దీపాలంకరణ సేవ, సూర్యప్రభ వాహనం, స్నాపన తిరుమంజనం సేవలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వై టివి త్రినాద్ బాబు కేంద్రమంత్రికి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో 13 మంది ఉద్యోగులు పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 13 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరందరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ను కలిసిన కాంగ్రెస్ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మానంలో ప్రతి ఒక్కరు భాగ్య స్వాములు కావాలి అనీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లేబర్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం, పీసీసీ కార్యదర్శి లక్ పతి యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మిగులు బడ్జెట్ లో ఉన్నా రాష్ట్రాన్ని లోటు బడ్జెట్ లోకి తీసుకువచ్చిన ఘనత కెసిఆర్ దక్కిందని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం కేసిఆర్ చేసిన అప్పులకి సరిపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రగతిని గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగకుండా రాష్ట్ర పున : నిర్మాణంపై దృష్టి సారించామని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు. యువతకు అండగా నిలిచేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువజన వికాస్ పథకం త్వరలోనే ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ మేరకు బ్యాంకులతో చర్చలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. చర్చల అనంతరం పథకాన్ని యువతకు అందజేస్తామని స్పష్టం చేశారు.

వారాసిగూడా ఏసీపీ కార్యాలయంలో బక్రీద్ పండుగను

## శాంతియుతంగా నిర్వహించేందుకు సమీక్ష సమావేశం

ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడ ఏసీపీ కార్యాలయంలో బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ సామల మేమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బక్రీద్ పండుగలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, జలవనరులు, పౌర తదితర శాఖల అధికారులు, మత పెద్దలు, సంఘ ప్రతినిధులు హాజరయ్యారు. బక్రీద్ పండుగ సందర్భంగా సముచిత ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్, శానిటేషన్, నీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సహకరించి బక్రీద్ పండుగను శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి. సామాజిక సౌహార్ధాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కంది శైలజ పోలీస్ అధికారులు, వారాసిగూడా ఏసీపీ శశాంక్ రెడ్డి, సీఐ మధుసూదన్, అనుదీప్, రఘు, మైనారిటీ నాయకులు సలీం, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పట్టణ పరిశుభ్రతకు...ప్రజల సహకారం అవశ్యం : డీసీ జి.రాజు

## నేరేడ్ మెట్ లో...'ప్రీ మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్' ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పట్టణ పరిశుభ్రతకు జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషితో పాటుగా, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందజేయాలని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ డివిజన్ లో ' ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్' (ముందస్తు వర్షాకాలం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం) నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ రాజు, నేరేడ్ మెట్ డంపిం గ్ యార్డ్, తహసిల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతాలలో శానిటరీ సిబ్బంది చేపట్టిన శానిటేషన్ డ్రైవ్ ను పర్యవేక్షించారు. డిసీ జి.రాజు మాట్లాడుతూ..రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచు కుని చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ముందు గా రోడ్లకు ఇరువైపులా ఇసుక, మట్టి చేరకుండా, భూగర్భ డ్రైనేజీ నాలాలో మట్టి పేరుకొని పోకుండా, పేరుకుని పోయిన చెత్తా చెదారం తొలగించుట పబ్లిక్ ప్లేసెస్ వద్ద, పార్కుల వద్ద పారిశు ద్ధ్యం చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ద్వారా వార్డులోని వివిధ ప్రాంతాలలో పేరుకు పోయిన చెత్తచెదారాలను తొలగిస్తామన్నారు. ఇందుకు తేదీ 3,4 ,5 లలో సామూహిక గ్యాంగ్ వర్క్ ద్వారా ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని తెలిపారు.రోడ్ల పైన భవన నిర్మాణ వ్యర్థ శిధిలాలను వేసినట్లయితే రూపాయల 25 వేలు జరిమానా విధి స్తామని హెచ్చరించారు.రోడ్ల పైన, కాలనీలలోని ఓపెన్ ప్లాట్లలో మట్టి కుప్పలు వేస్తే వర్షాకాలంలో ఆ మట్టి డ్రైనేజీలోకి పోతుం దని, చెరువులు, కుంటలలోకి కొట్టుకొని పోతే ప్రజలకు ఇబ్బం దులు తలెత్తుతాయని తెలిపారు. భవన నిర్మాణ శిధిలాలు తొలగించటానికి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోని టోల్ ఫ్రీ నెంబర్ 1800 120 1159 వారికి తెలియజేస్తే, మీ భవన నిర్మాణ వ్యర్థా లను తొలగిస్తారని చెప్పారు. విచ్చల విడిగా భవన వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేస్తే వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఆ వ్యర్థాలు వర్షా కాలంలో చెరువులు, కుంటలకు వెళ్తుందని తెలిపారు. భవన నిర్మాణాలు చేపట్టేవారు, వాటిన తొలగించుటకు సి అండ్ డి కన్స్ట్రక్షన్ అండ్ డెమోషన్ వారి ద్వారా, వ్యర్థాలను తొలగించు కొని పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని డీసీ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు నరేందర్, బాలమణి, రాజేశ్వ రి, జాన్, సుందర్, శానిటరీ జవాన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించండి

## - క్యాడెట్లకు కల్నల్ రమేష్ సరియాల్ సూచన - విజయవంతంగా ముగిసిన ఎన్ సీసీ శిబిరం



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: ఎన్ సీసీ క్యాడెట్లంతా ఐక్యత, క్రమశిక్షణతో మెలగాలని ,సమైక్యతా స్ఫూర్తిని కలకాలం కొనసాగించాలని సంగారెడ్డిలోని 33 (టీ) బెలాలియన్ ఎన్ సీసీ క్యాంప్ కమాండెంట్, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ సూచించారు. హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత పదిరోజులుగా నిర్వహిస్తున్న శిబిరం ముగింపు సమావేశంలో ఆయన క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిబిరం క్యాడెట్లను నిజంగా మార్చివేసిందని, వారిని బలమైన వ్యక్తిత్వంతో, లోతైన జాతీయ భావంతో సన్నద్ధం చేసిందని పేర్కొన్నారు. ఈ పది రోజుల ప్రయాణానికి ఇది ముగింపు కాదని, ఒక కొత్త ప్రారంభంగా ఆయన అభివర్ణించారు. ఐక్యత, క్రమశిక్షణ,స్థితిస్థాపకత యొక్క విలువలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.దీని నిర్వహణకు ఆమోదించి ,అత్యద్భుత సౌకర్యాల ను కల్పించిన గీతం యాజమాన్యం, ఈ శిబిరాన్ని సజావుగా, సురక్షితంగా నిర్వహించడానికి తోడ్పడిన అసోసియేట్ ఎన్ సీసీ అధికారులు (ఏఎన్ఓలు), పీఐలు, పౌర సిబ్బందికి కల్నల్ సరియాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఏ.ఫిలిఫ్ హాజరయ్యారు. జీవితంలో క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను వర్మ నొక్కి చెబుతూ, చీమలు అనుసరించే క్రమశిక్షణ, సంఘటిత జీవనంపై ఓ కథను ఉటంకించారు. యూనిఫాం గుర్తింపునే కాకుండా, స్థితిస్థాపకత, సమగ్రత, కరుణ, క్రమశిక్షణను కూడా





అలవరుస్తుందని అంబికా చెప్పారు. 650 మంది క్యాడెట్లు పాల్గొన్న ఈ సమగ్ర శిక్షణా శిబిరాన్ని-నాయకత్వం, క్రమశిక్షణ, వ్యక్తిత్వం, జట్టుకృషి, జాతీయ సమైక్యత యొక్క లోతైన భావాన్ని పెంపొందించేలా రూపొందించారు.

ఈ ముగింపు ఉత్సవాలలో సుబేదార్ మేజర్ రామ్ హరి గుర్జార్, కెప్టెన్ పి.విజయ, లెఫ్టినెంట్ ఆర్.మహేందర్ రెడ్డి, లెఫ్టినెంట్ యాదగిరి, జె.శంకరయ్యతో పాటు గీతం ఎన్ సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ పది రోజుల శిబిరం కేవలం జ్ఞాపకాలను మాత్రమే కాకుండా, బలం, విశ్వాసం, దేశానికి సేవ చేయాలనే అచంచలమైన స్ఫూర్తిని నింపింది. నిర్మాణాత్మక శిక్షణ యొక్క పరివర్తన శక్తికి, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యొక్క శాశ్వత ప్రభావానికి నిదర్శనంగా నిలిచింది.

# సాష్ ఈవెంట్‌లో అందాల భామల సందడి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : నిన్నటి వరకు మిస్ వరల్డ్ భామలు నగరంలో సందడి చేయగా తాజాగా జూబ్లీహిల్స్ లోని దసపల్ల హోటల్లో మిస్ యూనివర్స్ తెలంగాణ వేదికగా అందాల భామలు హొయలు పోయారు. ఈ నెల 7, 8 తేదీల్లో నగరంలోని ధారా కన్వెన్షన్ హాల్లో నిర్వహించబోయే మిస్ యూనివర్స్ తెలంగాణ ఫైనల్ పోటీల సందర్భంగా దసపల్ల హోటల్లో సన్నాహక కార్యక్రమంలో సాష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి 15 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 15 మంది అమ్మాయిలను ఎంపిక చేసినట్లు నిర్వాహకురాలు డాక్టర్ సునీత తెలిపారు. జూన్ 7న తెలంగాణ పోటీలు, 8వ తేదీన మిస్ ఆంధ్ర ప్రదేశ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ ఆంటోనీ గుంజాల్వెస్ ప్రసాద్ గారపాటి పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుక



కాప్రా, మేజర్ న్యూస్: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని రౌండ్ బిల్డింగ్ వద్ద బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

## కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



కాప్రా, మేజర్ న్యూస్: రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అన్నారు. మంగళవారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ స్ట్రీట్ నెంబర్ 10 లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..కాలనీ ప్రజల వినతి మేరకు రోడ్డు వేయిస్తు న్నట్లు చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చేసి, కాలనీ వాసులకు అందు బాటులోకి తీసుకు రావాలని కార్పొరేటర్, కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీని వాస్, కాలనీ అధ్యక్షుడు ఎస్.వాసుచారి, ఆర్.మధు, కె.భీష్మాచారి, కె.శ్రీనివాసా చారి, అరుణ్, ఎస్.రవి పి. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ ఆధునీకరణకు అంచనా వ్యయం సిద్ధం చేయాలి : మేకల రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ రైలు గేటు వద్ద ఆర్ యుబి నిర్మాణ పనుల లో భాగంగా ఎలక్ట్రికల్ ఆధునీకరణ కోసం నిధుల అంచనా వ్యయం సిద్ధం చేయాలని బీఆర్ ఎస్ నేత మేకల రాముయాదవ్ కోరా రు. మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పోరేటర్ మేకల సునీత యాదవ్ ఆదేశాల మేరకు ఆయన , బీఆర్ఎస్ నాయకులతో తరలి వెళ్లి ఎలక్ట్రికల్ ఎస్సీ ప్రతిమను ఉప్పల్ లోని ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల రాము యాదవ్ మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో గౌతంనగర్ రైల్వే గేటు వద్ద ఆర్ యుబి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నా రు. ఆర్ యుబి నిర్మాణ పనుల కోసం అవసరమైన ఎలక్ట్రికల్ ఆధునీకరణకు నిధుల అంచనా వ్యయం సిద్ధం చేయాలని కోరారు. దీనికి ఎస్సీ ప్రతిమ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.అనంతరం రైల్వే టెక్నీషియన్ షేక్ అన్వర్ కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్, కిట్టు, కావలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి పేరును దుర్వినియోగం చేస్తే తాట తీస్తాం

▸▸ కొత్త కార్మిక చట్టాలు కార్మికుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నవి
▸▸ క్రూరమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
▸▸ దేశవ్యాప్త ఉద్యమం చేపడుతాం ▸▸ ఏఐసిసి గుర్తించన ఐ.ఎన్.టి.యు.సి కి నాయకుడు సంజీవరెడ్డి ▸▸ ఐ.ఎన్.టి.యు.సి జాతీయ, రాష్ట్ర నేతల వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఐ ఎన్ టి యు సి పేరును దుర్వినియోగం చేసే నకిలీ నాయకుల తాట తీస్తామని,కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన క్రూరమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయవలసిందే అని ఐ ఎన్ టి యు సి జాతీయ రాష్ట్ర నేతలు పేర్కొన్నారు. ఈ కొత్త కార్మిక చట్టాలు కార్మికుల ప్రాథమిక హక్కులను కాల రాయడమే కాకుండా వారి హక్కులను నిర్మూలించడానికి నిరంకుశ మోదీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కోవడానికి దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని వారు వెల్లడించారు. ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్ధారక భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ సీనియర్ కార్యదర్శులు బాబర్ సలీమ్ పాషా, బి.వెంకటేశ్వరా రెడ్డి, జాతీయ కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వై. నాగన్న గౌడ్, అదిల్ షరీఫ్, వి. భాస్కర్ రెడ్డి, ఉమా నాగేంద్రమణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, విజయ్ కుమార్ యాదవ్, సోలొమన్ రాజు, సురేష్, నరసింహ రెడ్డి తదితరులు మాట్లాడారు. బాబర్ సలీమ్ పాషా మాట్లాడుతూ కొంతమంది నకిలీ కాంగ్రెస్ నేతలు ఐ.ఎన్.టి.యు.సి ముసుగు వేసుకొని కార్మిక నాయకులుగా చెలామణి అవుతున్నారని, కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఐ.ఎన్.టి.యు.సి పేరును దుర్వినియోగం చేస్తున్నారని, ఈ ప్రయత్నాలను వారు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. బి.వెంకటేశ్వరా రెడ్డి మాట్లాడుతూ ... సీనియర్ కాంగ్రెస్ నాయకులూ, మాజీ రాజ్యసభ సభ్యులు జి. సంజీవరెడ్డి నాయకత్వం వహించే ఐ.ఎన్.టి.యు.సి నిజమైనదని తెలిపారు. దేశం మొత్తం మీద 5 కోట్లకు పైగా కార్మిక సభ్యత్వంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వారి సంక్షేమం కోసం అనేక కార్మిక చట్టాలను తీసుకరావడానికి కృషి చేసి, అమలు చేయించిందని అన్నారు. ఆర్.డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కొందరు దుర్మార్గులు ఐ.ఎన్.టి.యు.సి జండా, గుర్తు ను దుర్వినియోగం చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారు వెంటనే ఆపకపోతే తగిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐ.ఎన్.టి.యు.సి అంటే సంజీవరెడ్డి.....సంజీవరెడ్డి అంటే ఐ.ఎన్.టి.యు.సి అని, ఏఐసిసి గుర్తించింది సంజీవరెడ్డి నాయకత్వం వహించే ఐ.ఎన్.టి.యు.సి అని గుర్తు చేసారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ.. ఐ.ఎన్.టి.యు.సి నేతలుగా చెలామణిఅవుతున్న నకిలీలను ఏరివేయడానికి ఏఐసిసి అగ్ర నేత సోనియా గాంధీ ఏఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి తారిఖ్ అన్వర్ నాయకత్వంలో ఐదుగురు సభ్యుల సమన్వయ కమిటీ నియమించిందని, కార్మిక సభ్యత్వ నమోదు రికార్డులు, ఎన్ని కార్మిక సంఘాలు అనుబందంగా ఉన్నాయి వంటివి ఈ కమిటీ పరిశీలించి ఏఐసిసి కి నివేదిక సమర్పించిందన్నారు. అసలైన ఐ.ఎన్.టి.యు.సి సంజీవరెడ్డి నాయకత్వం వహించేదేనని ఏఐసిసి గుర్తించిందని, కాంగ్రెస్ పార్టీ వెబ్ సైట్ లో కాంగ్రెస్ కార్మిక విభాగం ఐ.ఎన్.టి.యు.సి సంజీవరెడ్డి నాయకత్వం వహించేదేనని గా ఉంటుందని అయన తెలిపారు. అదిల్ షరీఫ్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసేది ఐ.ఎన్.టి.యు.సి యేనని, అది జి. సంజీవ రెడ్డి నాయకత్వం వహించే నిజమైన ఐ.ఎన్.టి.యు.సి అని తెలిపారు.

## ఏసీపీ శేషంక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా డివిజన్ ఏసీపీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శషాంక్ రెడ్డికి అభినందనలు తెలిపిన లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్.. ఈ కార్యక్రమంలో కంది నారాయణ మిట్టపల్లి బాబురావు, సునీల్ ముదిరాజ్, శైలందర్, రవీందర్ సాగర్, అజీజ్, నర్సింగ్ రావులు పాల్గొన్నారు.

## 'ఆరాధన' పద్యానాటకోత్సవాలు ...




ముషీరాబాద్,మేజర్న్యూస్ :చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ఆరాధన కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో 4రోజులు పద్యనాటకోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు ప్రదర్శనగా స్వామియే అయ్యప్ప-నాటకాన్నిప్రదర్శించారు.ఎం.సాళ్వాచారి దర్శకత్వం వహించారు.వి.కులశేఖర్ రచన.టి.బాలరాజు,ఎం.సాళ్వాచారి,సురభి వెంగమాంబ-వివిధ పాత్రల్లో నటించారు.డా.నామాచంద్రబాబునాయుడు సంగీతాన్ని అందించారు.పరమేశ్వర్ మేకప్ సేవలు అందించారు.రమణాచారి ఓయూ వ్యాఖ్యానం .డా.ఎంకే రాము(రసమయి)ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.లంక లక్ష్మీనారాయణ (యువకళావాహిని)సభకు అధ్యక్షత వహించారు.డా.ఉమర్ఖాన్(హెలెన్ కెల్లర్ ఇనిస్టిట్యూషన్), నిర్మలాప్రభాకర్ (కనకదుర్గా నృత్యఅకాడమీ)-అతిథులుగా పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల జీవితాలకు భద్రత కల్పించడంలో విఫలమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తాము నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేతలు వెల్లడించారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనరల్ సెక్రెటరీ బత్తుల సోమన్న , కార్యదర్శి ప్రపుల్ రాంరెడ్డి, క్రిస్టోఫర్, మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, జిహెచ్ఎంసి అధ్యక్షురాలు సుమతి, శంకర్రావు లతో కలిసి జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడారు. ఉద్యమకారుల ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వరకు వేచి చూశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో ఉద్యమకారుల 250 గజాల స్థలం, రూ . 25 వేల పెన్షన్ జాడే లేదన్నారు. 9 మందికి కోటి రూపాయలు ,300 గజాల స్థలం ఇచ్చి మిగిలిన ఉద్యమకారులకు అన్యాయం చేశారని ఆవేదన చెందారు. ప్రభుత్వ తీరుపై తమ తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. శాంతియుత పద్ధతిలో రాష్ట్ర వ్యాప్త నిరసనలు, ధర్నాలు, నిరాహార దీక్షలకు ఉద్యమకారులు గ్రామ గ్రామాన సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

## తెలంగాణ ఫార్మేషన్ డే



ముషీరాబాద్,మేజర్న్యూస్ : తెలంగాణ స్టేట్ ఫార్మేషన్ డే-ను హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ వేడుకలో రోహిత్రాజ్,కే.రామ్మూర్తి ముదిరాజ్ లల్లూ, ఇతర బీఆర్ఎస్కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్ డివిజన్లో "ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్" కార్యక్రమం




కాప్రా, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం కాప్రా సర్కిల్ డివిజన్లో "ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్" కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ప్రారంభిం చారు. డివిజన్ పరిధిలోని గాంధీనగర్, శ్రీరామ్ నగర్, అశోక్ కాలనీ, ఈశ్వరి పురి, నిర్మల్ నగర్, సాకేత్, సాయి బాబానగర్, సాయిరాంనగర్, ఎల్లారెడ్డి గూడ, వంపుగూడ, కాప్రా తదితర ప్రాంతాల్లో జరిగింది. ఆయా కాలనీల్లః చెత్తను తొలగించడం, రోడ్ల పక్కన నాళాలు, మోరీల పక్కన పడవేసిన డిబ్రిస్ ను తొలగించడం, దోమల నివార ణకై ఫాగింగ్ నిర్వహించడం, రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, ప్రమాద కరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ మాట్లాడుతూ...ఈ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ అన్ని కాలనీలు, బస్తీలలో నేటి నుండి ఈ నెల 25వ తేదీ వరకు జరుగుతుం దని చెప్పారు. కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇండ్ల నుండి, వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని, ఇంటి నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా జిహెచ్ఎంసి ఆటో వారికే అందించాలని కోరారు.త ద్వారా వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు, విష జ్వరాల బారిన పడకుండా మిమ్మల్ని మీరు కాపాడు కోవచ్చని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా దోమలు అభివృద్ధి చెందకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ఏఈ ఎంటమాలజీ రమేష్ యు బి డి సూపర్వైజర్ అజయ్, రామ్ కి సంస్థ నుండి సూపర్వైజర్ నవీన్ రెడ్డి మరియు దాదాపు 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది, జవాన్లు ఎస్ ఎఫ్ ఏ లు, జవాన్లు, ఎంటమాలజీ విభాగం ఏ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో బార్లకు దరఖాస్తులపై భారీ అంచనాలు, - రూరల్ కంటే ,జీ హెచ్ఎంసీలో బార్ల దరఖాస్తులకు అవకాశాలు..




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగరంలో జీవన ప్రమాణాలు పెరిగాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందుకు అనుగుణం ఎక్సైజ్ శాఖ జీహెచ్ఎంసీ లోని 24 బార్లను పునరుద్ధరణకు దారఖాస్తులను ఆహ్వానించింది. జీహెచ్ఎంసీ పరిధిలో 24 బార్లతో పాటు సరూర్నగర్ జాల్పల్లి, మహబూబ్నగర్, నిజమాబాద్,బోధన్లో ఒక్కొక్క బార్కు దరఖాస్తులను ఆహ్వానించింది. జీహెచ్ఎంసీలో 24 బార్లకు 359 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 6 వరకు గడువు ఉంది. జీహెచ్ఎంసీలో 24 బార్లకు మిగిలిన మూడు రోజుల్లో భారీగా దరఖాస్తులు వస్తామని అంచనాలు ఉన్నాయి. దీనికి కారణం ఈ మధ్యనే రూరల్లోని బార్లకు పిలిచిన బార్లకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. జీహెచ్ఎంసీ మిగిలిన జి ల్లాలో 25 బార్లకు 1400 వందల మేర దరఖాస్తులు వచ్చాయి. రూరల్లో బార్లకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. జీహెచ్ఎంసీలోని బార్లకు భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయ నే అలోచనలతో ఎక్సైజ్ అధికారులు ఏర్పాట్లపై దృష్టి పెట్టారు. ఈ మూడు రోజుల్లో బార్లకు వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని భావించి నాంపల్లిలోని అబ్కారీ భవన్లో అన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మూడు రోజుల్లో మూడు వేల నుంచి ఐదు వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. దరఖాస్తులు తీసుకొవడానికి నాంపల్లి కార్యాలయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ తెలిపారు.

# మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా డీన్‌గా జయరాం రఘునాథ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా డీన్‌గా డాక్టర్ జయరాం రఘునాథ్ నియమితులయ్యారు. ఆయన న్యాయ విద్యావేత్త, పరిశోధకుడు. ఈ రంగంలో ఇరవై ఐదు సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఆయన ఇంతకముందు జైపూర్లో ఉన్న జీడీ గోయంకా విశ్వవిద్యాలయం, మణిపాల్ విశ్వవిద్యాలయంలో డీన్‌గా పని చేశారు. న్యాయ విద్యలో ప్రొఫెషనల్ ప్రాక్టీస్‌ను సమగ్రంగా చేర్చే విషయంలో అనేక ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగా ఆయన ఏర్పాటు చేసిన ఇన్‌స్టిట్యూషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్లు ఏపీసీఏఎం ద్వారా ఉత్తమ ఏడీఆర్ ఇన్నోవేషన్‌గా గుర్తింపు పొందాయి. విద్యార్థి కేంద్రీకృత, పరిశ్రమకు అనువైన పాఠ్యాంశాల రూపకల్పనలో ఆయనకు నైపుణ్యం కలదు. న్యాయ విద్యలో నూతనత్వానికి మార్గం సుగమం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా న్యాయ విద్యను అభివృద్ధి చేయడంలో కృషి చేశారు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యజులు మెదురి మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ లా డీన్‌గా డాక్టర్ జయరామ్ రఘునాథ్‌కు సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. ఆయన దార్శనికత, ఆకడమిక్ నైపుణ్యంపై ఉన్న నిబద్ధత మహీంద్రా విశ్వవిద్యాలయం న్యాయ విద్యను పునర్నిర్మించాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జయరామ్ రఘునాథ్ మాట్లాడుతూ భారతదేశంలో న్యాయ విద్యకు ఇది ఒక మైలురాయి అన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లాను గ్లోబల్ అవగాహనతో కొత్త దిశలో ముందుకు తీసుకెళ్లే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సాంకేతికత, అంతరశాఖల విద్యా విధానం, నైతికత, సామాజిక న్యాయం పట్ల స్పృహ పెరుగుతుందని తెలిపారు. డాక్టర్ రఘునాథ్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరిశీలన కమిటీలో ఉన్నారు. ఈ కమిటీలో పాఠ్యాంశాల రూపకల్పన, అంతర్జాతీయ సహకారం, న్యాయ విద్యలో డిజిటల్ పరివర్తన, ఫలితాల ఆధారిత అభ్యాసానికి విశేషంగా కృషి చేశారు.

## 9ఎం హాస్పిటల్‌లో భారతదేశంలో మొట్టమొదటి సారిగా సమగ్రమైన పునర్నిర్మాణ, కాస్మెటిక్ గైనకాలజీ విభాగం ప్రారంభం






ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ లోని ప్రీమియం విభాగం అయిన 9ఎం హాస్పిటల్ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా సమగ్రమైన పునర్నిర్మాణ, కాస్మెటిక్ గైనకాలజీ విభాగాన్ని ప్రారంభించింది. మహిళల లైంగిక ఆరోగ్యానికి ప్రత్యేక మైన ఈ విభాగం సురక్షిత, నొప్పి రహిత, ఆధునిక పరిష్కారాలతో మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్థాపించబడింది. సంపూర్ణ ఆసుపత్రి వాతావరణంలోనే పనిచేసే ఈ విభాగం, కౌమార దశ నుండి మాతృత్వం, మెనోపాజ్ దశల వరకు మహిళలకు గోప్యమైన, గౌరవప్రదమైన ప్రపంచ స్థాయి సేవలను అందించనుంది. ఈ విభాగానికి సీనియర్ ప్రసూతి వైద్యురాలు, కాస్మెటిక్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిభా నారాయణ్ నాయకత్వం వహిస్తున్నారు. ఆమె కరుణతో కూడిన వైద్యం, క్లినికల్ నైపుణ్యాలతో ఈ విభాగాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానం మరియు సున్నితత్వంతో ముందుకు తీసుకువెళ్తున్నారు. డాక్టర్ ప్రతిభా నారాయణ్ ప్రకారం, గత దశాబ్దంలో గైనకాలజీ రంగంలో సౌందర్య చికిత్సల అభివృద్ధి అద్భుతంగా జరిగింది. అయితే ఈ పరిణామాలను కేవలం సౌందర్య పరంగా కాకుండా, మహిళల మొత్తం లైంగిక ఆరోగ్యం మెరుగుపరచడం కోసం సమగ్రమైన ఆసుపత్రి వాతావరణంలో అందించాల్సిన అవసరం పుట్టింది. ఆధునిక మహిళలకు శాస్త్ర విజ్ఞానంతో సహా స్వీయ సంరక్షణను సులభతరం చేయడం ఈ విభాగం ముఖ్య ఉద్దేశ్యం.

9ఎం హాస్పిటల్ ఈ విభాగంలో అందించే ముఖ్యమైన చికిత్సల్లో వజినల్ రెజువెనేషన్ కోసం రేడియోఫ్రీక్వెన్సీ, లేజర్, జెట్ ప్లాస్మా థెరపీలు, కణజాల మరమ్మత్తు కోసం పి ఆర్ పి థెరపీ, మూత్రం కట్టుకోలేని సమస్యకు ఆధునిక శస్త్రచికిత్సలేని పరిష్కారాలు, పెరినియల్ స్కార్ మరియు ప్రసవానంతర చర్మ సమస్యల చికిత్సలు, లేబియల్ మరియు వల్వర్ సౌందర్య మెరుగుదలలు, జి-స్పాట్ యాంప్లిఫికేషన్, లైపోసక్షన్, లిపోలిసిస్, హైల్యూరోనిక్ యాసిడ్ ఫిల్లర్లు, ఆటోలోగస్ ఫ్యాట్ ట్రాన్స్‌ఫర్, మోన్స్‌ప్లాస్టీ తదితర పద్ధతులు ఉన్నాయి. తాజాగా, నవజాత శిశువుల తల్లులకు ప్రసవానంతర సమస్యలు అధిగమించేందుకు "న్యూమామ్‌మీ" ప్రోగ్రామ్‌ను కూడా ప్రారంభించారు. అంకుర, 9ఎం హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఉన్నం మాట్లాడుతూ, లైంగిక ఆరోగ్య సమస్యలపై ఉన్న అపోహల వల్ల మహిళలు మాట్లాడకపోవడం బాధాకరం. ఆ నిశ్శబ్దాన్ని తొలగించి, మహిళలకు వినిపించే, గౌరవప్రదమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన పరిసరాలను అందించడం మా ప్రధాన లక్ష్యం అని చెప్పారు. 9ఎం హాస్పిటల్, తృతీయ ఆరోగ్య సంరక్షణ వాతావరణంలో మహిళల ఇంటిమేట్ ఆరోగ్యానికి సంబంధించి గోప్యత, భద్రతకు అత్యున్నత ప్రమాణాలను అమలు చేస్తోంది. ఇది స్వతంత్ర క్లినిక్‌లతో పోలిస్తే గణనీయమైన మెరుగుదలను, సాధారణ కాస్మెటిక్ క్లినిక్‌ల కంటే ప్రత్యేకతను అందిస్తుంది. భారతదేశం అంతటా లక్షలాది మంది మహిళలు ఈ విభాగం ద్వారా శ్రేయస్సుతో కూడిన ఆరోగ్య సేవలను పొందగలరని అంచనా. లైంగిక ఆరోగ్యంపై నిలకడైన మౌనం విరమించి, ప్రతి మహిళకు స్వస్థత కలిగించే, గౌరవప్రదమైన వాతావరణం ఏర్పాటు చేస్తూ, 9ఎం హాస్పిటల్ సమగ్రమైన, సానుభూతితో కూడిన సేవలందించేందుకు సిద్ధమవుతోంది. మహిళలు తమ గౌరవం, శ్రేయస్సు కోసం ఈ అవకాశాన్ని స్వీకరించి, తమను తాము పునరుజ్జీవింపజేయాలని సూచిస్తోంది.

## 9 నెలల చిన్నారికి అపోలో హాస్పిటల్స్‌లో కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స,



హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణ అమెరికాలోని గయానాలో జన్మించిన 9 నెలల లవణ్య అనే శిశువు, ఇటీవల హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్‌లో శబ్ధజ్ఞాన (కోక్లియర్ ఇంప్లాంట్)శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశారు.ఈ శస్త్రచికిత్సను సొసైటీ టు ఏయిడ్ ది హియరింగ్ ఇంపైర్డ్, శ్రీ సత్యసాయి సంస్థ సహకారంతో నిర్వహించారు. గయానాలోని భారతీయ మూలాలైన దివేక ధన్రాజ్ సతీష్ సకిష్ణు దంపతులకు 2023 ఆగస్టు 7న జన్మించిన లవణ్య,శబ్దాలకు స్పందించ లేకపోయింది.గయానా లోని వైద్య సదుపాయాల కొరత కారణంగా శిశువుకు అవసరమైన శస్త్రచికిత్స అందుబాటు లో రాలేదు. మెరుగైన వైద్యం కోసం బ్రెజిల్, వెనిజులా ,అమెరికా, కెనడా దేశాల్లో శరణు పొందినప్పటికీ, ఆర్థిక కారణాల వల్ల చికిత్స సాధ్యపడలేదు. లవణ్యకు 'కోక్లియర్ హైపోప్లాసియా ' ఎడమ చెవిలో అసాధారణ కోక్లియా నిర్మాణం ఉన్నట్లు స్కానింగ్‌లో తేలడంతో,అంతర్జాతీయ వైద్య కేంద్రాలు శస్త్రచికిత్సకు నిరాకరించాయని తెలిపారు .సత్యసాయి సంస్థ ద్వారా షాహీ హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్‌ను సంప్రదించగా, శిశువుకు అంగీకరించారు.మే 17న అపోలో ఈఎన్టి విభాగాధిపతి డా. ఈ.సి. వినయ్ కుమార్, సీనియర్ కంట్సల్టెంట్ డా. కె. రాంబాబు,డా. జస్విందర్ సింగ్ సలూజా,ఇంప్లాంటేషన్ ఆడియాలజిస్ట్ డా.ఐ.శ్రీకాంత్ నేతృత్వంలో శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. ఈ బృందం ఇప్పటికే 2,700 కంటే ఎక్కువ కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు నిర్వహించి, 30 ఏళ్లకు పైగా అనుభవం కలిగి ఉంది. ఈ శస్త్రచికిత్సలు, శ్రవణ లోపంతో బాధపడుతున్న చిన్నారులకు నూతన జీవితం అందించాయి. "ప్రతి శిశువుకూ శబ్ద ప్రపంచాన్ని అనుభవించే హక్కు ఉంది. లవణ్యకు మనదైన చిన్న సహాయం చేయడం మాకు గర్వకారణం, అని డా. వినయ్ కుమార్ తెలిపారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ తేజేశ్వి రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "బేబీ లావణ్య శస్త్రచికిత్స విజయవంతం కావడంతో లవణ్య శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్యంగా కోలుకుంటుందని ఆమె మాటల ప్రపంచంలో అడుగులు వేయడానికి సిద్ధమ వుతుందని అయన తెలిపారు. ఈ శస్త్రచికిత్స ద్వారా,విదేశీ రోగులకు కూడా అత్యాధునిక వైద్య సేవలు అం దించడం మా గర్వంగా భావిస్తున్నాము. ఇది మా ఆసుపత్రి అంతర్జాతీయ స్థాయి వైద్య నైపుణ్యానికి నిదర్శనం."అని తెలిపారు.




2025 మిస్ వరల్డ్ సుచాత చువాంగ్స్రీ ని సత్కరించేందుకు తెలంగాణ గవర్నర్ మహోన్నతుడు జిష్ణు దేవ్ వర్మ జీ రాజ్ భవన్‌లో నిర్వహించిన హై టీ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నాకు గౌరవంగా అనిపించిందని ప్రముఖ వైద్యులు డా. దశరథరామ్ అన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

### టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా జగన్, సహాయ కార్యదర్శిగా ఎర్ర లింగం ఎన్నిక

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 03) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మంచాల మండలం నుండి పల్లాటి జగన్ (నవ తెలంగాణ ), సహాయ కార్యదర్శిగా ఎర్ర లింగం (సూర్య ) ఎన్నికయ్యారు.

## హైదరాబాద్ రచయిత సంచలనాత్మక పుస్తక ఆవిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నాయకత్వాన్ని శబ్దాలతో కాదు, కథలతో నిర్వచించాలిఅనే కొత్త దృక్కోణాన్ని అందించే పుస్తకాన్ని నగరానికి చెందిన ప్రసిద్ధ రచయిత కురువ వెంకటరమణ మూర్తి ఈ నెల 5న ఆవిష్కరించనున్నారు. ఇన్‌స్పైర్. ఇంపాక్ట్. ఇగ్నైట్: నాయకత్వం అంటే హోదా కాదు, కథ అనే పేరుతో వెలువడిన ఈ పుస్తకం ఆధునిక నాయకత్వానికి దిశానిర్దేశకంగా నిలవనుంది. ఓఐయూ స్టోరీటెల్లింగ్ సంస్థ ద్వారా ప్రచురితమైన ఈ రచన, మూర్తి రూపొందించిన నాయకత్వ కథా వ్యవస్థను పరిచయం చేస్తుంది. ఇందులో నాలుగు ముఖ్యమైన పద్ధతులు - ట్రాక్, ఎస్, ఎస్.టి.ఓ.ఆర్.వై., ఇవోక్ - ద్వారా నాయకత్వాన్ని కథల రూపంలో వివరించే ప్రయత్నం చేశారు. ఇది ఒక సాధనమే కాకుండా, ఒక ఉద్యమంగా రూపుదిద్దుకోనుంది. స్థాపకులు నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకు ప్రతి ఒక్కరూ తమ జీవిత అనుభవాలను ఆధారంగా చేసుకుని నాయకత్వ బాటలో నడిచేలా చేస్తుంది. మే 30న ఢిల్లీలో నిర్వహించిన టెడ్‌ఎక్స్ కార్యక్రమంలో పాల్గొన్న మూర్తి, "ప్రపంచం బిరుదుల్ని కాదు, నిజాన్ని అనుసరిస్తుంది. ఆ నిజం మీ కథలో ఉంటుంది %-% అది మీరు జీవించిందే, ఎక్కడో వినిపించినది కాదు" అని పేర్కొన్నారు. పూర్వంలో అమెజాన్ పుస్తక పట్టికలో మొదటి స్థానంలో నిలిచిన చక్రాలు కర్మ నుండి ఎలా విముక్తి కల్పిస్తాయో అనే పుస్తకంతో ప్రసిద్ధి పొందిన మూర్తి, తన ఆధ్యాత్మికతను కార్పొరేట్ అనుభవాలతో మేళవిస్తూ ఈ కొత్త పుస్తకాన్ని అందిస్తున్నారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం, 90 రోజులలోపు దేశవ్యాప్తంగా వెయ్యి కథలను వెలిగించాలనే లక్ష్యంతో మూర్తి ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ ప్రచారం వన్ ఇన్ ది యూనివర్స్ అనే అభియానంలో భాగంగా సాగనుంది.

## వంగిపోయిన స్తంభాలను వెంటనే మార్చాలి

### చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: వంగి పోయిన విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సూచించారు. మంగళవారం ఆమె, ఎస్పీడీసీఎల్ అధికారులతో చర్లపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్,పలు వీధులలో వైర్లు వేలాడుట, ట్రాన్స్ఫార్మర్ల వివిధ లైన్లోని లోటు పాట్లను దగ్గరుండి పరిశీలించారు. వంగిపోయిన స్తంభాలను వెంటనే మార్చాలని, ఆయా సమస్యలను పరిష్కరించా లని కార్పొరేటర్, ఏఈ ని కోరారు. రెండు, మూడు రోజులలో వంగిపోయినస్తంభాలను మారుస్తామని, చిన్నచిన్న టెక్నికల్ ప్రాబ్లమ్స్ వెనువెంటనే రిపేర్ చేయిస్తా నని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ఏఈ బాబు రావు, లైన్మెన్, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,బుడిగ ప్రభు గౌడ్, గోపాల్ యాదవ్,పాండు ముదిరాజ్,క్రాంతి, శ్రీనివాస్, విజయ్, శ్రీనివాస్, ఆనంద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన : శ్రీకాంత్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లని కనీసం 12 గంటలు గడవకముందే అధికారులతో చెప్పి తొలగించి వేయడం అంటే కాంగ్రెస్ పాలన ప్రజా పాలన కాదు ,తెలంగాణ ప్రజల వ్యతిరేక పాలన అని సి%శీ%దం శ్రీకాంత్ తీవ్రంగా ఆక్షేపించారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు ఫ్లెక్సీలు వారాల తరబడి ఉన్నా తీయకుండా ఉన్నారని, కానీ ఇప్పుడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించడం దుర్మార్గమని అన్నారు. కనీసం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం అని కూడా గౌరవం లేకుండా తొలగించడం అంటే దుర్మార్గమని ఆయన విమర్శించారు. అయినా ఆనాడే రేవంత్ రెడ్డి ఉద్యమ సమయంలో ఉద్యమకారులను భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నంలో తుపాకీ పట్టుకొని వచ్చిన తుపాకీ రాయుడు రేవంత్ రెడ్డికి తెలంగాణ విలువ తెలవదని ఆయన దుయ్యబడ్డారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బంది పాలు చేయాలని దాంట్లో సగం శ్రద్ధ పరిపాలన మీద పెడితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని అన్నారు.ఈనాడు బస్తీల్లో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, వీధి దీపాలు గత కొన్ని నెలలుగా వెలుగుతలేదని వాటి మీద ఆ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పరిపాలన గతి తప్పిందని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం

▶▶ స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం ▶▶ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు ▶▶ ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలో కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకున్న మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇకపై జీహెచ్ఎంసీ పరిధిలో ఖాళీ స్థలానికి కూడా పన్ను కట్టాల్సిందే

**-ఖాళీ ప్లాట్‌లలో బోర్డులు ఏర్పాటు చేయనున్న జీహెచ్ఎంసీ -ఆదాయాన్ని పెంచుకునేందుకు వివిధ మార్గాలు అన్వేషిస్తున్న రేవంత్ సర్కార్**




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎలాంటి నిర్మాణం జరగకుండా ఖాళీ ప్లాట్ ఉన్నప్పటికీ, జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 212(2) మేరకు వేకెంట్ ల్యాండ్ టాక్స్ (వీఎల్‌టీ) చెల్లించాలని.. భూమి ధర మార్కెట్ రేట్లో 0.05 శాతం వీఎల్‌టీ చెల్లించాల్సిందేనని తెలిపిన అధికారులు రెండేళ్ల క్రితం రిజిస్ట్రేషన్ల మేరకు వీఎల్‌టీ చెల్లించాల్సిన ప్లాట్లు 31వేల వరకు ఉండగా.. వీఎల్‌టీ వసూలైతే దాదాపు రూ.110 కోట్ల మేర జీహెచ్ఎంసీ ఖజానాకు చేరతాయని అంచనా వేస్తున్న అధికారులు ప్లాట్ నుంచి చెల్లించాల్సిన వీఎల్టీ చెల్లించకపోతే బకాయిలున్నట్లు ప్లాట్లలో ఫ్లెక్సీ బోర్డులు సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించిన అధికారులు.

# కేబీఆర్ పార్కులో చేపట్టిన పనులను పరిశీలించిన కమీషనర్ ఆర్.వి కర్ణన్







హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వాకర్స్ సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన పనులను వినూత్నంగా చేపట్టి పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కేబీఆర్ పార్కులో చేపట్టిన పనులను పరిశీలించారు. లైసెన్స్ తీసుకున్న పెట్ డాగ్స్ ను మాత్రమే పార్కులోకి తీసుకురావాలని కమీషనర్ ఆదేశించారు. కేబీఆర్ చుట్టూ హెచ్ సిటీ ద్వారా చేపట్టే ఫ్లైఓవర్లు, అండర్ పాసులు కోర్టు ఆదేశాల మేరకు నిర్మిస్తున్నారా అంటూ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను వివరణ కోరగా, సెన్సిటివ్ జోన్ పరిధిలోనే పనులు చేపట్టినట్లు ప్రాజెక్టు ఇంజనీర్లు కమీషనర్ కు వివరించారు.

కమీషనర్ వెంట అడిషనల్ కమిషనర్ సుభద్ర దేవి, డిసి సమ్మయ్య, ప్రాజెక్టు , ఎస్.ఈ శ్రీ లక్ష్మీ, ఈ ఈ నాయక్ డిప్యూటీ ఈఈ హరీష్, సర్కిల్ ఈఈ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్, జగ్జీవన్ రామ్‌ల కొత్త విగ్రహాల ఏర్పాటు -ఎమ్మెల్యే పద్మారావు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, జగ్జీవన్ రామ్‌ల కొత్త విగ్రహాలను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సికింద్రాబాద శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండిలో మంగళవారం కార్పొరేటర్‌లు, అధికారులతో కలిసి విగ్రహాల ఏర్పాటు ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో కొత్త విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని, పరిసరాల సుందరీకరణ, పచ్చిక బయళ్ళ ఏర్పాటు తదితర ఏర్పాట్లు జరపాలని పద్మారావు గౌడ్ అధికారులకు సూచించారు. ఎస్. ఈ. ఆశలత, ఈ.ఈ. సుబ్రహ్మణ్యం, డీ.ఈ.ఈ. స్వర్ణలత, ఏ.ఈ. కౌశిక్, కార్పొరేటర్‌లు సామల మేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుడా కాలనీ నూతన కమిటీని సత్కరించిన చింతల రవికుమార్

కాలనీ అభివృద్ధి, సంక్షేమం ప్రధానం : చింతల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా కాలనీ నూతన కమిటితో పాటు, శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నూతన కమిటి సభ్యులను వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా సత్కరించారు. కాలనీలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింతల రవికుమార్ పాల్గొని కాలనీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జి. ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, దేవాలయం కమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, కార్యదర్శి సత్యనారాయణలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ మాట్లాడుతూ కాలనీ నూతన కమిటి సభ్యులుగా ఎన్నుకున్న కాలనీ వాసుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం నూతన కమిటి పని చేయాలని సూచించారు. కాలనీ అభిఇవృద్ధి, సంక్షేమం కోసం రవన్న సహకారం కావాలన్న కమిటి సభ్యుల కోరిక మేరకు కాలనీ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని చింతల రవికుమార్ హామీ ఇచ్చారు.



# ఇంజినీరింగ్ కళాశాలల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**బిజెపి ఎస్సీ ,ఎస్టీ మోర్చా నాయకుల డిమాండ్**








హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణలోని ప్రముఖ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు ప్రస్తుత ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ..బి క్యాటగిరీ (మేనేజ్‌మెంట్ కోటా) సి క్యాటగిరీ (ఎన్ఆర్ఐ కోటా) సీట్లను కోట్లకు విక్రయిస్తున్న పరిస్థితిపై, బీజేపీ గిరిజన మోర్చా, దళిత మోర్చా మంగళ వారం ధర్నా చేపట్టారు. విద్యను వ్యాపారంగా మార్చిన ఈ ప్రైవేట్ కళాశాలలపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి. బాలకిష్టారెడ్డి కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా
రాష్ట్రంలోని పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయకుండా సీట్లను డబ్బుకు అమ్ముకుంటున్న తీరును వినతి పత్రంలో తెలిపారు. రూ.10 నుండి 15 లక్షల వరకు డబ్బులు వసూలు చేస్తూ, కనీస నిబంధనలను పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టంగా హెచ్చరించారు. ఈ కాలేజీలలో సీరియస్ రిజర్వేషన్ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నట్లు తెలిపారు.
1, సిబిఐటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,
2, అనురాగ్ యూనివర్సిటీ, 3, మల్లారెడ్డి యూనివర్సిటీ,
4, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్, 5, సివిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్,
6, గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్, 7, ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్,
8, ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజ్, 9, శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజ్,
10, వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్, 11, శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజ్,
12, గోకరాజు గంగరాజు ఇంజనీరింగ్ కాలేజ్, 13, గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్,
14, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజ్, 15, బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, 16, వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,
17, నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యను వ్యాపారంగా మలచి, పేద, తక్కువ వనరులున్న ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులను అణగదొక్కే ఈ వ్యవస్థను తక్షణమే ఆపకపోతే, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీజేపీ ఎస్సీ, ఎస్టీ మోర్చాలు శ్రీకారం చుడతాయని నేతలు హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శితో భేటీ అయిన స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

**- సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చిన సీఎం స్పెషల్ సెక్రటరీ - 3038 పోస్టుల భర్తీకి జాప్యం ఎందుకు**

**- సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వంపై ఆర్టీసీ కార్మికులతో పాటు నిరుద్యోగుల తిరుగుబాటు తప్పదంటున్న యూనియన్ నాయకులు**



కర్మన్ ఘా ట్, మేజర్ న్యూస్ :ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి మంగళవారం తెలంగాణ సచివాలయం సీఎం ఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ రాజు (ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ ఇన్చార్జ్) ను ఆర్.డి.చంద్రశేఖర్ ,ఎరగాని నాగన్న గౌడ్ ,వి.బాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు ,తెలంగాణ రాష్ట్ర ఐఎన్టీయుసీ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి ,జి.అబ్రహాం వైస్ ఛైర్మన్, బి.జక్రయ్య ఉపాధ్యక్షుడు, జయ రాష్ట్ర కార్యదర్శి ల బృందం కలిసారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పై వివిధ అంశాలపై 4 మెమరాండాలు కాపీలు అందజేశారు. గతంలో టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి ముఖ్యమంత్రి కి విద్యుత్ బస్సుల మార్పులకై ఫిబ్రవరి 5న మెమోరాండం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్ డబ్ల్యూ యు ఇచ్చిన విద్యుత్ బస్సుల పథకంలో మార్పులను పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాశామని చెప్పారు. ఆర్టీసీల ద్వారనే విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి నిర్వాహణ చేస్తే సబ్సీడీ ఆర్టీసీలకు ఇవ్వాలని,మరియు ఉన్న డిజిల్ బస్సులను విద్యుత్ బస్సులుగా మార్చితే కేంద్ర ప్రభుత్వం ఆర్టీసీలకు సబ్సిడి ఇవ్వాలని. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం సబ్సీడీ ఆర్టీసీకీ ఇచ్చినచో ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లకు,గ్యారేజి సిబ్బందికి మెకానిక్, శ్రామిక్ గ్యారేజి సూపర్ వైజర్లకు ఉద్యోగ భద్రత ఉంటుందనీ పేర్కొన్నారు.కాబట్టి ఆ విధంగా విద్యుత్ బస్సుల ఫథకంలో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాసామని మరియు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి హెచ్.డి.కుమార స్వామి ని కలిసి చర్ఛించడం జరిగిందని చెప్పారు. ఆర్టీసీలో ప్రయివేట్ ఏజన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ ద్వార కండక్టర్ల,డ్రైవర్ల నియామాకాలు చెపట్టడాన్ని నిలిపి వేయాలని లేనిచో కాంగ్రేస్ ప్రభుత్వం పైన ఆర్టీసీ కార్మికులే కాకుండ లక్షలాది నిరుద్యోగులలో వ్యతిరేకత మూట కట్టుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఔట్ సోర్సింగ్ నియా మాకాలను నిలిపి వేసి రెగ్యులర్ నియామాకాలకు శాంక్షన్ ఇస్తామని హామి ఇచ్చారు. 3038 పోస్టుల నియామాకాల గురించి ఆరా తీయగా కొంత కాలం వర్గీకరణ పేరుతో ఆపారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల గురించి టెక్నకల్ సమస్య అంటున్నారు అని చెప్పగా వెంటనే నియామాకాలు చేపట్టే విధంగా చూస్తామన్నారు. 3038 శాంక్షన్లలో కండక్టర్ల శాంక్షన్స్ లేవని చెప్పగా కండక్టర్ల శాంక్షన్స్ కూడ ఇస్తామన్నారు . ఆర్టీసీలో యూనియన్ల అనుమతి పైన,ప్రభుత్వంలో విలీనం పైన, 2021 వేతన సవరణ పైన ,2019 సమ్మె కాలంలో పెట్టిన పోలీస్ కేసుల ఎత్తివేయాలని.చనిపోయిన,మెడికల్ అన్ ఫిట్ అయిన వారి పిల్లలకు కన్సాలిడేట్ పేమంట్ పైన ఇస్తున్నారు, గతంలో రెగ్యులర్ ప్రాతిపధికన ఇచ్చే వారు రాబోవు కాలంలో రెగ్యులర్ పద్దతిలో నియామాకాలు చేస్తూ ఇప్పటి వరకు ఉన్న వారిని రెగ్యులర్ చేయాలని తదితర సమస్యల పై వివరించడం జరిగింది.అన్ని సమస్యలపై సానుకూలంగా స్పదిస్తూ మీరు చెప్పిన అన్ని విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

# సీతాఫలమండి డివిజన్‌లోని పలు బస్తీల్లో ఎక్కడ ఆటోలు పార్కింగ్ చేస్తే అక్కడ రాత్రి 1 నుండి పొద్దున 4 వరకు తాగుబోతుల వీరంగం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో తాగుబోతుల వీరంగం ముఖ్యంగా చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాఫలమండి, బీదల బస్తీలో రాత్రి 11 అయిందంటే చాలు ఎక్కడ ఆటోలు జమవుతున్నారు. సీతాఫలమండి శ్రీ సాయి విద్యాలయం స్కూల్ దగ్గర ముందు ఉన్న గణేష్ మండపం దగ్గర బీదలబస్తీ రాత్రి 11 నుండి పొద్దున 4 గంటల వరకు ఎక్కువగా యువతనే మందు తాగుతూ ఇష్టానుసారంగా స్థానికులతో యువతనే మందు తాగుతూ ఇష్టానుసారంగా స్థానికులతో వ్యవహరిస్తున్నారు. రాత్రిపూట పోలీసులు పోలీస్ పెట్రోలింగ్ లేకపోవడంతో కొంతమంది బయటనుండి వచ్చి యువత ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వీళ్ళపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

## టిఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓస్ హైదరాబాద్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,పబ్లిసిటీ సెక్రెటరి వైదిక్‌లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఏగురవేసి,అనంతరం స్వర్గీయ ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్,టి. రాజు,సుదర్శన్,రామకృష్ణ, బెన్నీ,అంజన్‌గౌడ్,కృష్ణ, శ్రీదేవి,స్కూల్ ఏడ్యుకేషన్ ఫోరం నేతలు సుదర్శన్,శ్రీనివాస్‌బాబు,శివ,శివరాజు,నసిరుద్దీన్,సీతారాం,సాయి తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి

**-రాష్ట్ర పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ**




అమీర్ పేట,మేజర్ న్యూస్:నిత్య జీవితంలో వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని రాష్ట్ర పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.సనత్ నగర్ డివిజనులోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ అనుబంధ పోస్టరును సభ్య కార్యదర్శి రవి తో కలసి ఆమె మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ప్లాస్టిక్ కారణంగా పర్యావరణం కలుషితమవుతోందన్నారు. దాన్ని నిర్మూలించడానికి స్థిరమైన విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. రిసైక్లింగ్,సరైన వ్యర్థాల నిర్వహణ,ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వినియోగాలను ప్రోత్సహించడం ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ప్రతి వ్యక్తి ప్లాస్టిక్ నిర్మూలన చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది తదితరులున్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: సుల్తాన్‌బజార్,ఉస్మాన్‌గంజ్ ప్రభుత్వ పాఠశాలలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించి, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెంచేందుకు తగిన చొరవ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్‌తోపాటు,సుల్తాన్‌బజార్,ఆఫ్జల్‌గంజ్ పోలీసు కిందిస్థాయి అధికారులు, పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



ముషీరాబాద్ బీ ఆర్ ఎస్ నేత ముచ్చ కుర్తిప్రభాకర్ పద్మ దంపతులకు శు భాకాంక్షలు తెలియజేస్తున్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ దంపతులు ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం రాకేష్ కుమార్, పున్న సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్త ఆకుల శ్రీనివాస్, పాశం రవి, పోతుల శ్రీకాంత్ తదితరులు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# గోషామహల్ పోలీస్ స్టేడియం ప్రాంగణంలోగల పోలీసు గుర్రపు శాలల తరలింపు పనులను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని గోషామహల్ పోలీస్ స్టేడియం ప్రాంగణంలో నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకున్న విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ గోషామహల్ పోలీస్ స్టేడియంలోగల పోలీసు గుర్రాపు శాలలో చేపడుతున్న తరలింపు పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు జరుగుతున్నందున, పోలీస్ శాఖకు చెందిన బ్లాకులను తరలిస్తున్నామన్నారు. హార్స్ గ్రౌండ్,గుర్రపుశాలలను తాత్కలికంగా గోషామహల్ పోలీస్ స్టేడియంలోని ఖాళీ స్థలంలోకి తరలించామని,నేటితో తమ శాఖకు చెందిన అన్ని విభాగాలను తరలించి, వైద్య శాఖకు అప్పగించనున్నామని ఆయన చెప్పారు. ప్రభుత్వం హైదరాబాద్ సిటీ పోలీసుకు ఇక్కడే 11.5 ఏకరాల భూమిని కేటాయించిందని, దీనిలో రెండు 5 అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. ఒకటి సి.ఎస్.డబ్ల్యు.కోసం,మరోకటి నగరంలో 7జోన్లలో సీజ్ చేసిన పలు వాహనాలను నిలిపి ఉంచడానికి అనువుగా ఉండేవిధంగా తయారు చేయబోతున్నామన్నారు. గుర్రపుశాలను,గ్రౌండ్‌ను తయారు చేస్తున్నామని,ప్రభుత్వ టిటిఐ ప్రక్కనగల మరో రెండు ఏకరాలు కేటాయించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.55 కోట్లు మంజూరు చేసినట్లు,ఈ భవన నిర్మాణాన్ని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఏడాదిలో పూర్తి చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ నగరంలో ధర్నాలు,ర్యాలీలు, నిరసన దీక్షలు వంటి ఎల్లప్పుడు జరుగుతూ ఉంటాయని, ఆ సమయంలో మహిళలను అరెస్టు చేయాల్సివస్తే చాలా ఇబ్బందికరంగా ఉండేదని, ఈ సమస్యను అధిగమించడానికి హైదరాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో కొత్తగా ఎంపికైన 35 మంది మహిళా కానిస్టేబుళ్ళతో ఒక టీమ్‌ను ఏర్పాటు చేశబూమన్నారు. ఈ టీమ్‌కు స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్ అని నామకరణం చేయడం జరిగిందని,వీరికి గత కొన్ని రోజులుగా కరాటేలో తగిన శిక్షణతోపాటు ధర్నాల సమయాల్లో మహిళలను ఏవిధంగా అదుపులోకి తీసుకుని సురక్షితంగా తరలించాలనే దానిపై ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చామన్నారు. త్వరలో ఇంకా కొంత మందిని చేర్చుకుని,42 మందితో రెండు ప్లాటూన్లుగా విభజిస్తామని,స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్‌ను ఇంత మంచిగా తయారు చేసిన అధికారులకు,టీమ్ సభ్యులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి, అడిషనల్ డి.సి.పి. డి. కిష్టయ్య,ఎన్. భాస్కర్, వెస్ట్ జోన్ అడిషనల్ డి.సి.పి. ఇక్బాల్ సిద్ధిఖీతోపాటు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ భవనాన్ని సందర్శించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్....





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మంగళవారం రామ్‌గోపాల్‌పేట్ పోలీస్ స్టేభన్ భవనాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.ఎం.డి.ఏ.వారు ఈ భవనానికి మరమ్మతు పనులు నిర్వహించి, హైదరాబాద్ నగర పోలీసులకు తిరిగి అప్పగించడం జరిగిందన్నారు. ఈ జేమ్స్ ట్రీట్స్ పోలీస్ స్టేషన్ భవనం 1900 సంవత్సరంలో నిర్మించబడిందని, 2016వరకు 116 సంవత్సరాల సుధీర్ఘ కాలం రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌గా సేవలందించిందని ఆయన పేర్కొన్నారు. ఈ భవనానికి మరమ్మతుల అవసరం ఏర్పడడంతో తొమ్మిది సంవత్సరాల క్రితం ఈ పోలీస్ స్టేషన్‌ను మినిస్టర్ రోడ్‌లోని అద్దె భవనంలోకి మార్చారన్నారు. గతంతో లాను డిసిపి సెంట్రల్ జోన్‌గా ఉన్నప్పుడు ఈ భవనం నుంచే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,ఈ భవనానికి ఎంతో ప్రత్యేకత ఉందని ఆయన చెప్పారు.రానున్న కద్ది రోజుల్లో రామ్‌గోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన వస్తువులను తిరిగి ఈ భవనంలోకి తరలించి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయిస్తామన్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్‌కు సంబంధించిన పురాణిహావేలిలోని కమీషనర్ కార్యాలయానికి గత మూడు సంవత్సరాలుగా మరమ్మతులు జరుగుతున్నాయని,అదికూడా త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. పురాణి హావేలిలోని కమీషనర్ కార్యాలయం ప్రారంభించిన తర్వాత ప్రతి శుక్రవారం తాను ఇక్కడినుంచే విధులు నిర్వహిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. నార్త్‌జోన్ రాశ్మి పెరుమల్,ట్రాఫిక్ డి.సి.పి. రాహుల్ హెగ్డేతోపాటు ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ అరెస్టు-14 తులాల బంగారం స్వాధీనం చేసుకున్న మెహిదీపట్నం పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరిని మెహిదీపట్నం పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి 14తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....జీర్రాకు చెందిన మహ్మద్ నజీబ్ (35),బి.ఎన్.ఎస్. అండ్ 307 బిఎన్ఎస్‌లు కల్సి విజయనగర్‌కాలనీలో ఓ మహిళా మెడనుంచి బలవంతంగా మెడలోనుంచి బంగారు అభరణాన్ని లాక్కొని పరారీ అయ్యారని,జరిగిన విషయాన్ని బాధితురాలు మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, తమ పోలీసులు రంగంలోకి దిగి గస్తీని తీవ్రంచేసి,చివరికి వీరిని మంగళవారం తమ పోలీసులు అరెస్టుచేసి,జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసులో జోన్ అదనపు డి.సి.పి. ఏక్బాల్ సిద్ధిఖీ, ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్, మెహిదీపట్నం ఇన్‌స్పెక్టర్ ఎస్. మల్లేష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ,,డి.ఎస్.ఐ.అహ్మద్ పాష,ఎస్.ఐ. కె. శ్రీనివాస్‌రెడ్డితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పటేల్ గెజిట్ కోసం బీసీ చైర్మన్‌కు వినతిపత్రం

### స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అధిక జనాభా గల మున్నూరుకాపులకు పేరుకుచివర పటేల్ గెజిట్ కోసం మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆదేశాల మేరకు స్టేట్ కో ఆర్డినేటర్ దాదె వెంకట్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్య గల మున్నూరు కాపులకు పేరుకు చివరన ఒక గుర్తింపు ఉండాలని పటేల్ గెజిట్ మంజూరుతో మున్నూరుకాపుల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు లభించడంతో పాటు, రక్షణకు న్యాయమూర్తుల ముందు, ప్రభుత్వ వ్యవస్థల ముందు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఇది మాకు చారిత్రాత్మకమైన విజయంగా నిలుస్తుందని తెలిపారు. పటేల్ గెజిట్‌ను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ బీసీ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో బీసీ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. పటేల్ యూత్ ఫోర్స్ ఏర్పడి గత రెండు సంవత్సరాలుగా పటేల్ గెజిట్, అన్ని జిల్లాల్లో బాలబాలికల హాస్టల్ అనే నినాదంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కార్యచరణ రూపొందించి గేజిట్ జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇప్ప రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుల్ల రాజు, పగడాల వెంకటేష్, పటేల్ యూత్ ఫోర్స్ కో ఆర్డినేటర్ లు జిల్ల అక్షయ్, తూము భరత్, ఉప్పు సిద్ధార్ద్, మద్దికుంట వరదేశ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ ప్రవచన కర్త సామవేదం షణ్ముఖ శర్మ ని ఆయన నివాసం లో బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. దేశం లో ఇప్పుడు పరిస్థితు లు చక్క బడ్డాయని గీతా మూర్తి ఆయన దృష్టికి తెచ్చారు. ప్రపంచం లో అందరూ సుఖ శాంతుల తో బతకాలని సామవేదం షణ్ముఖ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమర్ నాథ్, వర లక్ష్మీ శర్మ, అభినవ్ శర్మ మొదలగు వారు గురువు ని కలిసి వారి ఆశీస్సులు పొందారు.

ముషీరాబాద్ మేకర్ న్యూస్ :



ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాటకోత్సవాలు జరుగుతున్నాయి.పాండవోద్యగము- పాండవుల ఉపప్లావ్య ఘట్టము ను ప్రదర్శించారు.చోడేశ్వర నాట్యా కళా మండలి ఏ ప్రదర్శనిచ్చింది.కుందుర్తి వెంకట క్రి ష్ణ బీ.నారాయణ స్వామి ఎమ్.సాల్వా చారి మల్లాది వెంకట రమణ రాసుల లింగమయ్య ఎమ్.రామ్ మోహన్ రావుబి ఈ ప్రదర్శనలో నటీ నటులు.నామా చంద్ర బాబు నాయుడు సంగీతం పరమేశ్వర్ మేకప్ సేవలు అందించారు.ఆరాధన లోకం క్రిష్ణయ్య దైవజ్ఞ శర్మ మద్దాలి రఘురామ్ డా. ఉమర్ ఖాన్ ఎన్.సాంబ శివ రావు రఘుశ్రీ - అతిధులుగా పాల్గొన్నారు. - ముషీరాబాద్ మేజర్ న్యూస్